

# పిరికివాని సాహసం

'తాను ఇక బ్రతకకూడదు'...

ఇది గుర్నాథం చేసుకున్న ఆఖరి నిర్ణయం...ఇన్నాళ్ళా బ్రతికుండి—బలుపాకయినా తినాలనుకున్నాడు...కానీ...తాను ఇక బ్రతకలేడు... అందుకే ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు...

గుర్నాథం ఆ నిర్ణయానికి వచ్చేసరికి టాణాలో పన్నెండు గంటలు కొట్టారు. సరిగా రెండుగంటలకు 'హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్' వెడుతుంది...ఈలోగా—ఊరికి రెండుమైళ్ళ దూరంలో వున్న రైలు పట్టాల దగ్గరకు తను చేరుకోవాలి...

గుర్నాథం ఎప్పుడోకానీ రైలుప్రయాణం చెయ్యడు...చేసినా 'ఎక్స్‌ప్రెస్'లో చచ్చినా వెయ్యడు. కారణం—'టిక్కెట్టు' ఖరీదు ఎక్కువ కావటమే!...కానీ ఇప్పుడు 'ఎక్స్‌ప్రెస్' క్రిందనే తాను 'తల' పెట్టబోతున్నాడు. దీనికి టక్కట్టు కొనుక్కోవవసరంలేదు...

లేకపోతే?...

ఆఖరికి రోజూ పాలుపోసే వీరయ్యగాడికి కూడా కొమ్ములు మొలిచాయ్! తాను రెండు నెలలనుంచీ వాడికి డబ్బు ఇవ్వని మాట వాస్తవమే! అంత మాత్రంచేత 'ఆఫ్టాల్'—నీళ్ళలో పాలు కలిపి—ఇంటింటికీ తిరిగి అమ్ముకునేవాడికి కూడా అంత పొగరా?...'రేపు అణా పైసలతో నా బాకీ నాకు చెల్లించకపోతే మర్యాద దక్కదు—అంతే'—అని బెదిరిస్తాడా?

ఆత్మహత్య చేసుకున్నవాళ్ళు దెయ్యాలవుతారని అంటాడు...అదృష్టవశాత్తూ—అదే నిజమవుతే—తాను దయ్యమై ముందు ఆ వీరయ్యగాడి అంతు తేల్చాలి! ఆ తరువాత సుబ్బయ్యగారి సంగతి కూడా చూడవచ్చు! 'వరవిక్రయం' నాటకంలోని లింగరాజుగారికీ — ఈయనకూ ఏమీ తేడా లేదు. ఆయన గూడు పడగొట్టి పొయ్యిలో పెడితే—ఈయన గోంగూరకాడల్ని ఎండబెట్టి మరీపొయ్యిలో పెట్టేవాడు. పశువులకు మేత వేయకుండా పాలు పిండుకునే ఉద్దండుడు...తనకు 'కరవుభత్యం' పెరిగినప్పుడల్లా—వరుసన వచ్చి—అద్దె పెంచమని అఘోరిస్తూంటాడు. వీలు పడదంటే—ఇల్లు ఖాళీ చేయమంటాడు...పోనీకదా—అని ఆయన అడిగినట్లు రెండో మూడో పెంచినా — మనకు కావలసిన వసతులు చూస్తాడన్నమాట అబద్ధం!! గోడలకు సున్నం వేయించమని తాను ఎన్నిసార్లు ఆయనతో మొరపెట్టుకోలేదు? ఆయన కూతురు పెళ్ళికి కాబోలు—తలుపులకు రంగులూ—గోడలకు సున్నాలూ—వేయించాడు ... ఆ కూతురు ఇప్పుడు మరో ముగ్గురు కూతుళ్ళకు తల్లి అయి—మరొకర్ని నేడో రేపో కనటానికి సిద్ధంగా వుంది...కానీ ఆ గోడలు మాత్రం—అలాగే—సున్నానికి మొహంవాచిపోయి వున్నాయి.

పరిస్థితులు బాగా లేకపోవటంవల్లనైతేనేమీ, అలివేలు మందుల ఖర్చుకు తట్టుకోలేక నైతేనేమీ, ఒక్కనెల—ఇంటద్దె బకాయిపడ్డాడు తను ... అంత మాత్రంచేత తాను కూటికి గతిలేనివాడా?... ఆయన మాటల్లోని అర్థం అంతేగా మరి !! 'కూటికి గతిలేని వాళ్ళందరకూ ఇళ్ళు అద్దెకిస్తే ఇలాగే వుంటుంది' — అన్నాడు మొన్న మధ్యాహ్నం....!!

తాను ఆత్మహత్య చేసుకుంటే — ఆయనరోగం చప్పగా కుదురుతుంది... ఇక, అద్దె ఇవ్వమని ఎవర్ని అడుగుతాడు?...అలివేలును అడిగితే మాత్రం ఎక్కడినుండి తెస్తుంది? 'ఓముండ దాని పసుపూ కుంకుమా పోయి అదేడుస్తూంటే—మధ్య నీ ఏడుపేమిటోయ్?' అని ఆయనవాళ్ళు నలుగురూ నాలుగు రకాల గడ్డిపోగేసి పెడతారు...

కానీ...తాను ఆత్మహత్య చేసుకుంటే —గడ్డిపోచకు కొరగాని వెంకటప్పయ్య మాత్రం బాగుపడతాడు...'సీనియారిటీ లిస్టు'లో తను ఇరవయ్యోవాడయితే— వెంకటప్పయ్య ఇరవయ్యొకటోవాడు... అంటే త్వరలో తనకు రాబోయే ప్రమోషన్ వాడికి ఇస్తారు...అయినా తప్పదు... "ఏడిచే ఎద్దునే పొడుస్తారన్నట్లు—నీతికి నిలబడి—తన కర్తవ్యాన్ని తాను నెరవేర్చక పోతూంటే తనమీదే అధికారం చెలాయిస్తాడు ఆ ఆఫీసరు...ఈ మధ్య తనకు ఒంట్లో నుస్తీచేసి ఇంటినుంచి శలవు దరఖాస్తు పంపించాడు...అలా శలవు పెట్టటానికి కూడా ముందు అనుమతి ఎందుకు పొందలేదో ముప్ఫై ఆరు గంటల్లో 'సంజాయిషీ' ఇమ్మని అడిగేడు ఆయన !! 'క్యాంపు'ల పేరు చెప్పి—ఇంట్లోవుండి —స్వంత పనులు చేసుకుంటే ఆయనను అడిగే నాథుడు లేడు...అయినా రేపు జ్వరం వస్తుందని అంతకుముందు రోజే తెలిస్తే—తను శలవు ముందుగానే పెట్టి 'మంజూరు చేయించుకొనేవాడేమో?'

అసలు...తెల్లవారి లేచిన తరువాత—ఆయనగారి ఇంటిదగ్గర ఓ మస్తరు వేసి—ఆయనకు గిట్టని వాళ్లమీద—అయినవీ—కానివీ—వాలుగు కల్పించి చెబితే తానూ—ఈ పాటికి మంచివాడని పించుకునేవాడు...కాకపోతే — ఆ 'ఎస్టాబ్లిష్మెంట్' గుమాస్తా ఆఫీసులో చేసే దేమిటి? అరంగుళాల చుట్ట నోట్లో పెట్టుకొని—ఏవో రెండు అర్జంటు కాగితాలు చేత్తో పట్టుకొని—పెద్ద పనిచేసి పొడిచేస్తున్నట్లు — ఆఫీసులో కాసేపు 'డ్యాన్సు' కడతాడు ... పనిపాటూ లేక పోయినా — ఆరుగంటల దాకా — ఆఫీసు కుర్చీలో—గోడమీద బల్లిలా— అతుక్కుపోతాడు...మళ్లీ తెల్లవారి లేచిందే తడవుగా — పళ్లు తోముకుంటూనే — ఆఫీసరుగారి ఇంటిదగ్గర హాజరు ! ... అలాంటివాళ్లే—ఈ రోజుల్లో 'మోస్టు ఒబీడియంట్ సర్వెంట్స్ ?'...అటువంటి వినయ విధేయతలు చూపని తనలాంటి గుమాస్తాలకు ఏటా 'ఇంక్రిమెంట్' సక్రమంగా ఇవ్వకపోగా — మూడుసార్లు 'ట్రాన్స్ఫర్లు!' ... అదేమని అడిగితే ఆగ్రహం !...మళ్లీ ఆయనకు 'ట్రాన్స్ఫర్' వస్తుందని తెలిస్తే చాలు! రాజ


తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్' వార్త
వాడుకగా వస్తోంది

మీ శిశువును
వుడ్‌వార్డ్స్
గ్రైప్ వాటర్‌తో
ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు 'వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్‌ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపులో కుట్టు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్లు వచ్చునప్పటి జబ్బులు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.




సురక్షితంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను
దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్
తెలివైన తల్లులు
వంద ఏళ్లకు మించి
వాడుతున్నారు.

WAT. 30 TL

జ్యోతి కాజల్
మంచిగంధం కాటుక

నీదుమందార్
మందారనూనె
జీనత్
(సెంటు)
అమ్మాఫార్మసి విజయవాడ-2

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టరు

స్టాండర్డ్
(గ్యారంటీతో)
నెలకు రు. 5/-వంతున చెల్లించి, 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. వివరములకు:
AMBA AGENCIES (60)
Model Town, Delhi—9.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు యోగ్రమచ్చలరంగు, మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడుదినములలో మారును. అటు పైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొఱకు 1 సీసామందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
ROUND BHAWAN (DS)
P. O. KATRISARAI (GAYA)

35సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సయబస్‌డిపో ఎదుట.
హైదరాబాద్-12
ఆఫీస్‌ఫోన్: 42870. ఇంటిఫోన్: 45426.


# పిరికివాని సాహసం

దానికి పరుగెత్తి, చూడవలసిన వారం దర్శి చూసి—లేనిపోని కారణాలు చెప్పి—'ట్రాన్స్‌ఫర్' ఆర్డర్లను 'కాన్సిల్' చేయించుకొని విజయగర్వంతో తిరిగి వస్తాడు...

శుభమా అని ఆత్మహత్య చేసుకుంటూ కూడా ఆయన్ను తలచుకోవటంఎందుకు?... ఎటొచ్చీ పాపం...అలివేలు!! అసలే జబ్బుమనిషి? ప్రభుత్వ ఉద్యోగులు—ఉద్యోగం చేస్తూ చచ్చిపోతే — వాళ్ళ భార్యలకు పెన్షన్ ఇస్తారనీ—వాళ్ళపిల్లలు చదువుకున్నంతకాలమూ స్కాలర్‌షిప్పు లిస్తారనీ—ఆమధ్య ఏవో 'జీ ఓ'లు వచ్చాయట...అవి అలివేలుకూ—పిల్లలకూ ఇస్తారో ఇవ్వరో? ఏమో—ఏం చెప్పగలం? ఇది ఆత్మహత్య కనుక అలివేలు అందుకు అర్హురాలు కాదంటే?... కాపరానికి వచ్చిన కొత్తలో—అంటే—పదహారేళ్ళక్రితం—అలివేలుకు మిషన్ నేర్పించాడు...ఇపుడు అదే ఆధారం చేసుకొని తన పొట్ట తాను పోసుకోగలదు...కానీ ఆ స్వల్ప ఆదాయంతో నీలవేణి పెళ్ళి ఎలా చేస్తుందో? ఇపుడు కాకపోతే మరో నాలుగేళ్ళకయినా దానికి పెళ్ళి చేయాలి తప్పదు!

అయినా ఎవరు ఎలా ఛస్తేనేం?...తను చావటం ఖాయం!! ఆ తరువాత తనకేమీ బాధ వుండదు...

శాణాలో కొట్టిన గంటకు—ఆలోచనల నుండి తేరుకొని—గబ గబా లేచి—పెన్నూ కాగితం తీసుకొని వ్రాయటం ప్రారంభించాడు...

'...అలివేలూ! నా కోసం వెతికించి శ్రమ పడకు... నువ్వీ వుత్తరం చూసే టప్పటికి అంతా అయిపోతుంది ... నేను 'హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్' క్రింద తల పెట్టి ఆత్మహత్య చేసుకుంటున్నాను... శవం కొరకు కూడా మీరు రావద్దు...మళ్ళీ లేనిపోనిది అదో గొడవ! పైగా నీకు ఖర్చు...'ఆత్మహత్య చేసుకునేటంత ఖర్మ ఏమొచ్చిందీ' అని నీవు అనుకోవచ్చు ... అందుకు కారణాలు కొన్ని— ఈ క్రింద పొందు పరుస్తున్నాను...

'...గొర్రెకు బెత్తెడే తోక'లా వున్న నా జీతం—మన ఇంటిఖర్చులకు చాలటం లేదు...ప్రతీ నెలా అప్పు చేస్తున్న సంగతి నీకు చాలాసార్లు చెప్పాను...

'...రెండో కారణం...నీలవేణి పెళ్ళి!... గుండెలమీద కుంపటిలా వున్న — దాని పెళ్ళి—ప్రస్తుతం మనంవున్న పరిస్థితులలో చేయటం—అసంభవం... కోరికలను మూటకట్టుకొని అదిమాత్రం ఎన్నాళ్ళు అలా కూర్చుంటుంది చెప్పు?' రేపో మాపో—అది—మూటా ముల్లే—సర్దుకొని ఎవడితోనో ఉడాయించినా — మనం ఆశ్చర్య పడక్కరలేదు ... ఎటొచ్చీ — మనం అపుడు నలుగురిలో తలెత్తుకొని తిరగలేనిమాట వాస్తవం...అలా లేచిపోయి 'రిజిస్ట్రీ' పెళ్ళిచేసుకోటం, నిక్షేపం లాంటి మొగుడు వుండగా — వాడ్ని వదిలేసి—మరొకడ్ని పెళ్ళిచేసుకోవటం—ఇవన్నీ ఇప్పటి నాగరికతా లక్షణాలు. వెర్రిదానివి నువ్వు!... వంటిల్లే స్వర్గం నీకు!...మందుసీసాలే దేవుడి విగ్రహాలు... ఇవన్నీ నీకు చెప్పినా అర్థంకావు!!

...ఇక మూడోకారణం ... ప్రొద్దున్న పాలవాడు నడి రోడ్డుమీద నిలబడి—ఎన్నెన్ని మాట లన్నాడో— వంటింటి కుంపటిదగ్గర కూర్చున్న నువ్వూ వినే వుంటావ్...రేపు వాడు వస్తే—'నీ వల్లనే ఆయన ఇంత దారుణానికి తలబడ్డార'ని నాలుగు ఝాడించెయ్! దెబ్బతో తారెత్తి పోతాడు...

'...ఇలా కారణాలు వ్రాస్తూ కూర్చుంటే తెల్లారిపోతుంది...నాకవతల బండికూడా దాటిపోతుంది. ఇంతకీ అసలు సంగతి వ్రాయటం మరిచిపోయాను...నాకు ఈ రోజువరకూ జీతం వస్తుంది...నెలాఖరున నువ్ ఆఫీసుకువెళ్ళి—'నాకు వారసురాలివి నువ్వే'నని చెప్పి ఆ జీతం తీసుకో...జీతం రాగానే ముందు—ఆ కండచీమ ముఖానికి అంటే—మన ఇంటాయనకు అద్దె పడేయ్! ఆమధ్య ఏడాదినుండీ ఇన్సూరెన్సు ప్రీమియాలు కట్టటం లేదు ... అయినా ఇంత వరకూ కట్టినడబ్బు సుమారు వెయ్యి రూపాయలుపైగా వుంటుంది ... మరో ఏడు సంవత్సరాలకు ఇస్తారు...అంత వరకూ ఎవరి దగ్గరయినా అప్పు తీసుకొని 'కుట్టుమిషన్' కొనుక్కో! ఏదో నీ కాళ్ళ మీద నువ్ నిలబడగలవనే పూర్తి నమ్మకం తోనే నేనీపని ధైర్యంగా చేస్తున్నాను... అసలు మిషన్లవాళ్ళు వాయిదా మీద ఇస్తారట... వాకబు చేయి...అలా తీసుకొంటే—ప్రతి

వెలా దానిమీద వచ్చిన డబ్బుతో—దాని అప్పు తీర్చవచ్చు...'

'...నీలవేణి జాగ్రత్త... దాన్ని ఒక యింటిదాన్ని చేసే అదృష్టం నాకు లేక పోయింది...మరి వుంటాను అనవసరంగా నాగురించి బాధపడకు'...

ఉత్తరం వ్రాసి బల్లమీద వుంచి—ఒకసారి అలి వేలునూ— మరోసారి నీలవేణినీ— తృప్తిగా చూసి—వీధిలోకి నడిచాడు గుర్నాథం...

• • •

రైలుపట్టాల వెంబడే నడుస్తున్నాడు గుర్నాథం...రోహిణీకార్తె ఎండలాంటి తన జీవితాన్ని కబళించి తనకు శాశ్వత మయిన సుఖాన్ని కలగచేయటానికి ఇంకా కొన్ని నిముషాలలోనే హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ వస్తుంది...

చిన్నగా వర్షం చినుకులు పడుతున్నాయ్...

దూరంగా ఎక్కడో కుక్కలు వికృతంగా అరుస్తున్నాయు...

అక్కడక్కడ వున్న చెట్లు—చిక్కటి ఆ చీకటిలో జుట్లు విరబోసుకున్న బ్రహ్మరాక్షసుల మాదిరిగా కనబడుతున్నాయి!

రైలుపట్టాలకు ప్రక్కగా వున్న మురికిగుంటలలోని కప్పలు బెక బెకమంటూ—అక్కడి ప్రకృతినీ వాతావరణాన్ని—మరింత భయానకంగా చేస్తున్నాయి!!

అపుడపుడు క్రిందనున్న కంకర రాళ్ళు—గుర్నాథం అరికాళ్ళల్లో గుచ్చుకుంటున్నాయి...

చావుకు తెగించిన గుర్నాథం—వేటినీ లక్ష్యపెట్టక అడుగులు గబగబా వేస్తూ—రానున్న రైలుబండికి ఎదురు నడుస్తున్నాడు...ఎంతసేపటికీ 'ఎక్స్‌ప్రెస్' రావటంలేదని మధ్య మధ్య విసుక్కుంటున్నాడు...అంతలోనే—దూరంగా ఏదో వెలుతురు కనిపించింది...బహుశా అది రైలుబండి కావచ్చు!! ఒక్కసారి దీర్ఘంగా ఊపిరి పీల్చుకున్నాడు...మరోసారి భగవంతుని ధ్యానించుకున్నాడు...బండికి ఎదురుగా—చురుకుగా—నడుస్తున్నాడు ... ఆ వెలుతురును సమీపించిన గుర్నాథానికి అది రైలు కాదనీ—రైలుస్టేషననీ—తెలియటాన్కి ఎంతోకాలం పట్టలేదు...'ప్లాట్ ఫారం నిర్మానుష్యంగా వుంది...స్టేషను మాస్టరు మాత్రం తనగదిలో వున్న కుర్చీలోనే కూర్చుని కునుకు తీస్తున్నాడు...

'సార్'— ఆయన దగ్గరకు వెళ్ళి— నెమ్మదిగా పిలిచాడు గుర్నాథం...

ఉలిక్కిపడి లేచి, ఎదురుగా వున్న గుర్నాథాన్ని చూసి—'వ్వాట్'—అని ప్రశ్నించాడు స్టేషనుమాస్టరు...

'హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ వెళ్ళిపోయిందా సార్?' అని అడిగాడు గుర్నాథం అతి వినయంగా...

అతనివైపు—గొంగళీపురుగుని చూసి నట్లు—చూసి— 'అది తెలుసుకునేందుకేనా—పనిగట్టుకొని ఖరీదయిన నిద్ర పాడుచేశావ్?... వెళ్ళవయ్యా వెళ్ళు!... బయట బోర్డు పెట్టాం చదువుకో' అని మళ్ళీ కళ్ళుమూసుకొని—నోరు తెరచి—గురక ప్రారంభించాడు స్టేషను మాస్టరు...

అయోమయంగా ఆయనవైపు ఒకసారి చూసి ఇవతలకు వచ్చి—ఎదురుగా వున్న నల్లనిబోర్డుమీద వ్రాసి వున్న అక్షరాలు జాగ్రత్తగా చదివాడు...

'...గత మూడు రోజులుగా—ఎడతెరిపి లేకుండా కురిసిన వానలవల్లా—పెనుతుఫానువల్లా—చాలాచోట్ల రైలు మార్గాలు కొట్టుకపోయిన కారణంగా— తిరిగి ప్రకటించేవరకూ—ఈ మార్గంలో రైళ్ళ రాకపోకలు నిలిపివేయడమైనది.'

చావటాన్కి సులువైన మార్గాన్ని వెతుక్కుంటూ వచ్చిన గుర్నాథానికి— అది చదివేసరికి ఉన్న మతి కాస్తా పోయింది...

డాక్టర్ కబుర్లు


## ఉప్పు రుచి తెలియటం లేదా?

ఉప్పంటే రుచి తెలీటం లేదా?

రక్తపుపోటు ఎక్కువ అయితే ఈ లక్షణం కనిపిస్తుంది 10 మంది ర. పో. ఉన్న వారిని, 10 మంది ర. పో. లేనివారినీ కొన్ని పరిశోధనలకి లోను చేశారు. క్రమంగా నీటిలో ఉప్పు మోతాదు పెంచుతూవచ్చారు. ర. పో ఉన్న వారికి ఉప్పు మోతాదు అధికంగా ఉంటే గాని రుచి తెలియు లేదు.

రుచి తెలియనివారు ఎక్కువ ఉప్పు కోరుతారు ఎక్కువ ఉప్పు తింటే ర.పో అధికం అవుతుంది.

ఎక్కువ ఉప్పుతింటే దేహం లోని ఉప్పుని అదుపులో ఉంచటానికి నీరు ఎక్కువ కావలసి వస్తుంది. ఎక్కువ నీరు ఉంటే గుండెకి శ్రమ ఎక్కువ. శ్రమ ఎక్కువ అయితే పోటుఎక్కువ.



ఉప్పు బదులు నిమ్మరసం వాడితే మంచిది మరికొన్ని పదార్థాలని డాక్టర్లు చెప్తారు.

హెచ్. ఎల్. హర్షవర్ధన్

(కాపీరయిటు)

# ఆంధ్రపత్రిక

## "సాధారణ" నామ సంవత్సర పంచాంగమ్

క్రొత్త సంవత్సరంలో ఉగాది పండుగకు ప్రతి యింటికి పంచాంగము అవసరముంటుంది. చాలా కాలంగా ఆంధ్రపత్రిక పంచాంగము ప్రఖ్యాతి చెందియున్నది.

మా "సాధారణ" నామ సంవత్సర పంచాంగము త్వరలో వెలువడనున్నది. మీ ప్రతిని మా న్యూస్ ఏజెంటు వద్ద వెంటనే రిజర్వు చేసుకొన కోరుచున్నాము.

**వెల : 0-75 పైసలు**

పోస్టులో పంపుటకు రూ. *1.60*

**మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.**




మీ చర్మమును పూర్తిగ సంరక్షించుకొనుటకు...సాధారణమగు చర్మవ్యాధులన్నింటిని తొలగించుటకు

మేలైనది ... సాటిలేనిది

బెంగాల్ కెమికల్స్

# సల్ఫర్ సోప్

కాస్మటిక్ డివిజన్

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూరు
ఢిల్లీ - మద్రాసు


# పిరికివాని సాహసం

ఎలా? తాను ఏమయినా చావాలని నిర్ణయించుకున్నాడు...పోని బస్సుక్రింద పడితే?...చావుకు గ్యారంటీ వుండదు సరికదా—కాలో చేయో విరిగితే—మందు ఆస్పత్రిలో పడేస్తారు...చుట్టూ తిరిగే నర్సులూ—ఇంజక్షన్ సూదులూ—మందుల వాసనా—కట్లూ—బిల్లులూ!!... పత్యాం తిని ఆస్పత్రినుండి ఇవతలకు వచ్చాక—ఆత్మహత్య చేసుకునేటందుకు ప్రయత్నించాడని పోలీసు కేసు!!... అక్కడినుండి పోలీసు స్టేషనూ — కోర్టూ—బోనూ—ప్లీడర్లూ!!! అందుకే అది లాభం లేదు...

ఇక పోతే మరో మార్గం వుంది... ఏ 'ఎండ్రిన్' మింగెయ్యాలి!... అసలు దాన్ని బజార్లో కొనటమే కష్టం!! తీరా అది మింగిన తరువాత మాత్రం వెంటనే—హాయిగా — చావచ్చునని నమ్మకం ఎక్కడ?...మొన్నా మధ్య—ఎదురింట్లో వుండే మెల్లకన్ను పిల్ల ఎవడితోనో తిరిగి — లేనిపోనిది తెచ్చిపెట్టుకొని—చివరకు వాడు మోసం చేస్తే — ఎండ్రిన్ తాగిందట! కానీ ఏమయింది?...ఏమీ కాలేదు. చావు తప్పి—నానా రభసా అయింది...

ఏది ఏమైనా—సునాయాసంగా—అరక్షణంలో...గ్యారంటీగా చావాలంటే రైలు క్రింద—అందునా 'ఎక్స్‌ప్రెస్' క్రింద తల పెట్టాలి!...అంతే!...రైళ్ళు మాత్రం ఎన్నాళ్ళు తిరగటం మానేస్తాయి?... మహా అయితే మరో పదిరోజులు!... ఆ తరువాత—తన నిర్ణయానికి తిరుగు వుండదు...

అలా నిర్ణయించుకొన్న గుర్నాథం—కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి తిరిగివచ్చి—బల్లమీద—తాను వ్రాసి వుంచిన కాగితాన్ని చింపి అవతల పారవేసి—గ్లాసుతో మంచి నీళ్ళు త్రాగి — [illegible]
[illegible] ●